# రావాలి రావాలి పార్థివ

సత్యా పామర్తి

రావాలి రావాలి పార్థివ
శుభములను తేవాలి పార్థివ

బంగారు పండుగే పార్థివ
కంగారు వద్దులే పార్థివ

కష్టాలు పోవాలి పార్థివ
నష్టాలు తీరాలి పార్థివ

అప్పులొద్దయ్యో పార్థివ
ముప్పులసలే వొద్దు పార్థివ

బాధలు నశించాలి పార్థివ
పీడలు కృశించాలి పార్థివ

జబ్బులొద్దయ్యో పార్థివ
మబ్బులే కావాలి పార్థివ

వర్షాలు మెండుగా పార్థివ
కురవాలి కురవాలి పార్థివ

యేర్లన్ని నిండాలి పార్థివ
సంద్రాన్ని చేరాలి పార్థివ

మధ్య దారీ లోన పార్థివ
చేలన్ని పండాలి పార్థివ

అశుభములు తొలగాలి పార్థివ
శుభములే జరగాలి పార్థివ

కాంక్షలే తీరాలి పార్థివ
ఆంక్షలే తొలగాలి పార్థివ

విద్యార్థులే మరి పార్థివ
విద్యలూ నేర్వాలి పార్థివ

లోకాన పోరులూ పార్థివ
శాంతినే పొందాలి పార్థివ

మెట్టినింటా పోరు పార్థివ
అమ్మలకు తొలగాలి పార్థివ

ఇల్లాలి వోరులూ పార్థివ
అయ్యలకు తరగాలి పార్థివ

ఆదాయమే కాని పార్థివ
వ్యయమే రారాదు పార్థివ

కావాలి రాజపూజ్యము పార్థివ
వొద్దసలు అవమానము పార్థివ

అన్ని రాశులా ప్రజకు పార్థివ
ధన రాశులే చేర్చు పార్థివ

పనులన్నీ మరి పార్థివ
విదేశాల పెరగాలి పార్థివ

అందులో మరి కొన్ని పార్థివ
దేశానికి రావాలి పార్థివ

వాటివల్లా నేమొ పార్థివ
అభివృద్ధి కలగాలి పార్థివ

వాణిజ్యములోన పార్థివ
వంచనలు తరగాలి పార్థివ

ప్రభువులలోనేమొ పార్థివ
లంచములు తొలగాలి పార్థివ

నా గొంతెమ్మ కోర్కెలూ పార్థివ
అన్ని నెరవేరాలి పార్థివ

రావాలి రావాలి పార్థివ
శుభములను తేవాలి పార్థివ!